కొత్తవలస బిటి రహదారిని ప్రారంభించిన ప్రభుత్వ విప్

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలంలో రెల్ల గ్రామం నుండి యిరన్నగూడ మీదుగా కొత్తవలస గ్రామం వరకు ఎంజీఎస్ఆర్ ఈజీఎస్ నిధులతో రూ.145.00 లక్షల ఖర్చుతో నిర్మించిన నూతన తారు రహదారిని ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. గ్రామ ప్రజలు రహదారి నిర్మాణంవల్ల రవాణా సౌకర్యాలు మెరుగుపడుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్పర్సన్ కడ్రక కళావతి, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు కడ్రక మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు మండంగి భూషణ్ రావు, బిజెపి మండల కన్వీనర్ కడ్రక అప్పలస్వామి, నోండ్రుకోన సర్పంచ్ పత్తిక ముసురు, దుమ్మంగి సర్పంచ్ పాలక క్రాంతి కుమార్, మాజీ ఎంపీపీ తాడంగి లక్ష్మణరావు, మాజీ కన్వీనర్ పాడి సుదర్శన్ రావు, మాజీ సమితి అధ్యక్షురాలు వెంపటాపు భారతి, నాయకులు రామారావు, వెంకట్రావు, దామోదర్ రావు, శ్రీనివాసరావు, బుజ్జేశ్వరరావు, కొండలరావు, శాంతి కుమారి, రామకృష్ణ, రామారావు, రాజేష్, జమ్మయ్య, గుంజన్న, మనోహర్, హితీష్ కుమార్, మురళి, రాజు, సాంబమూర్తి, చిన్న, శాంత కుమార్, దాసు, ధర్మారావు, రాజు, అప్పలస్వామి, బాలు, డిఈ, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్ అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర-పాలకొండ : పాలకొండ మండలం బుక్కురు గ్రామానికి చెందిన పాలకొండ ఆర్టీసీ డిపోలో డ్రైవర్గా పనిచేస్తున్న జామి విఠల్(45) అనుమానాస్పదంగా మంగళవారం మృతి చెందాడు భార్య కరుణ వ్యక్తిగత పనుల నిమిత్తం శ్రీకాకుళం కన్నవారి ఇంటికి వెళ్లడంతో సోమవారం రాత్రి ఇంట్లో ఒక్కడే పడుకుని ఉన్నాడు తల్లిదండ్రులు ప్రక్కగదిలో నిద్రిస్తూ ఉన్నారు మంగళవారం తెల్లవారేసరికి విగతజీవిగా పడి ఉండడం కుటుంబ సభ్యులు గుర్తించారు భార్య కరుణకు భర్త మృతి చెందిన విషయం సమాచారము అందించారు ఈలోగా అంత్యక్రియలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు భర్త మృతి చెందడంతో హుటాహుటిన భార్య బుక్కురు గ్రామానికి చేరుకుంది భర్త తలపై శరీరంపై తీవ్ర గాయాలు కావడంతో అనుమానించి పోలీసులకు సమాచారం అందించింది సమాచారం అందుకున్న సిఐ ఏ ప్రసాద్ రావు సబ్ ఇన్స్పెక్టర్ ప్రయోగమూర్తి బుక్కురు గ్రామానికి చేరుకుని పరిస్థితిని పరిశీలన చేశారు మృతుడు శరీరంపై తీవ్రమైన గాయాలు ఉండడం రక్తస్రావం అధికంగా ఉండడంతో అనుమానస్పద మృతిగా పోలీసులు గుర్తించారు డాగ్ స్క్వాడ్ రప్పించి పూర్తి స్థాయిలో విచారణ ప్రారంభించారు మృతదేహాన్ని పాలకొండ ఏరియా ఆసుపత్రికి శవ పంచినామా నిమిత్తం తరలించారు మృతుడుకు మూడు నెలల క్రిందటే వివాహం అయ్యింది ఈ లోగా అనుకోని ఘటన జరగడంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు ఇటువంటి ఘటన జరగడంతో గ్రామస్తులు సైతం భయభ్రాంతులకు గురయ్యారు భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపడితే అసలు నిజాలు బయటపడే అవకాశం ఉంది.

భామినిలో తొలిసారిగా పర్యటిస్తున్న సీఎం బాబు

రెండేళ్లు క్రితం పర్యటించిన నారా భువనేశ్వరి



విశాలాంధ్ర-కొత్తూరు : 14ఏళ్ళు ముఖ్య మంత్రిగా మరో 14ఏళ్ళు ప్రధాన ప్రతిపక్షనేత గా పనిచేసిన ప్రస్తుత ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి సారి గా ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా భామని మండలం లొ ఈ నెల 5వ తేదీ న పర్యటించ నున్నారు భామిని మండలం బాగా వెనుక బడిన ప్రాంతం ఒక పక్కన ఒడిస్సా సరిహద్దు వంశధార నది మరో పక్కన తీవ్వకొండలు వంశధార నది చెంతనే ఉన్నా. సాగునీటీ కి రైతున్న లు కటకట పోనీ పక్కన వంశధార నది. కొండవాగు గెడ్డలున్నాయి లెఫ్ట్ ఇరిగేషన్ ద్వారో, డాంల ద్వారో రైతులకు సాగునిరు అందివ్వాలన్న సంకల్పం ప్రభుత్వపెద్దలు కు లేదు ఇక ఒకప్పుడు నక్సల్స్ ప్రభావిత ప్రాంతం, గిరిజన గ్రామాలకు కొండపైకి రోడ్లు, కమ్యూనికేషన్ వ్యవస్థ ఏర్పాటు. అయింది దింతో నాకల్స్ కార్యకలాపాలు బాగా తగ్గు ముఖం పట్టాయి. ఈ నేపథ్యంలో గతంలో మూడు సార్లు సీఎంగా ఉన్న చంద్రబాబునాయుడు భామిని మండల ప్రాంతంలో పర్యటించలేదు ఇప్పుడు నాలుగో సారి సీఎం. పదవీ చేపట్టేకా ఏడాదిన్నర తరువాత వెనుక బడిన భామిని ప్రాంతం లొ చంద్రబాబు నాయుడు తమ ప్రాంతానికి ఏమేమి వరాలు కురిపిస్తారొ. అని ఈ ప్రాంతం ప్రజలు ఎదురు చూస్తున్నారు.. కాగా దాదాపు రెండేళ్ల క్రితం సీఎం చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి మేడం 2024 జనవరి ప్రారంభంలో భామిని మండలం బిల్లుమాడా గ్రామం లొ పర్యటించారు నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడుని వైసీపీ ప్రభుత్వం అరెస్ట్ చేసిన విషయం తెలుసు కొని ఆ గ్రామానికి చెందిన టీడీపీ. మరియు భాబు. అభిమాని బర్రె విశ్వనాథం అనే యువకుడు కుప్ప కూలిపోయి మృతిచెందాడు. ఇది తెలుసుకొని చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి బిల్లుమాడా గ్రామంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి మూడు లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

ముఖ్యమంత్రి కార్యక్రమంపై చురుకుగా ఏర్పాట్లు : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 5వ తేదీ శుక్రవారం స్థానిక ఆదర్శ పాఠశాలలో నిర్వహించనున్న మెగా పేరెంట్స్ కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రాక కోసం చురుకుగా ఏర్పాట్లు చేపడు తున్నారు. లివిరి కూడలిలో హెలీ ప్యాడ్ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ యస్వంత్ కుమార్రెడ్డి, పివో స్వప్నిల్ జగన్నాద్లు పరిశీలన చేసి అధికారులకు దిశ నిర్దేశం చేశారు. ఇప్పటికే మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాల ఆవరణ పరిసరాల్లో పరిశుభ్రత కార్యక్రమం చేపడుతున్నారు. పోలీసు శాఖ నూతన వ్యక్తుల ఆరా స్థానికుల ఆధార్, ఫోన్ నెంబర్ కుటుంబసభ్యుల సమాచారాన్ని సేకరిస్తుంది.ఈ కార్యక్రమం లో డి ఎస్ పి రాంబాబు, ఎస్ ఐ అప్పారావు అధికారులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-పాలకొండ : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటన విజయవంతం చేయాలని పాలకొండ నియోజకవర్గ ఇన్చార్జి పడాల భూదేవి పేర్కొన్నారు. స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడేరు ఈనెల 5వ తేదీ నాడు భామినిలో జరగనున్న విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పాటు విద్యాశాఖ మంత్రి లోకేష్బాబు హాజరవుతున్నారని తెలిపారు పాలకొండ నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో ఉన్నటువంటి టిడిపి నాయకులు కార్యకర్తలు ఈ సమావేశానికి హాజరుకావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గండి రామ నాయుడు సుమంత్నాయుడు సింహాద్రి శివానంద సాసపు సర్వరావు తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

మరిపివలస సహకార సంఘం అధ్యక్షుడుగా పకీరునాయుడు

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని మరిపివలస సహకారసంఘం అధ్యక్షుడుగా జక్కు పకీరునాయుడును ఎమ్మెల్యే విజయ్ చంద్ర నామినేట్ చేయడంతో ఆయనకు నాయకులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. రేపు గురువారం సహకార సంఘంలో జరిగే పదవీ బాధ్యతలు స్వీకారం చేసే కార్యక్రమానికి మ్మెల్యే వస్తారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కె.ఎస్.ఆర్, మద్రాపు సత్యనారాయణ, యోగేశ్వరరావు, పోల శ్రీనివాసరావు, తాన్న సత్యనారాయణ తదితరులతో పాటు గుచ్చిమి సహకార సంఘం అధ్యక్షుడు బి. చిరంజీవిలు పాల్గొన్నారు.

నేడు ఏయు ప్రొఫెసర్లతో అవగాహన తరగతులు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : నేడు స్థానిక శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీకళాశాల ఆవరణలో 8వతరగతినుండి 12వతరగతివరకు చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఇంటిటిటిప్ రూరల్ ప్రోగ్రాం ఆన్ హయ్యర్ ఎడ్యుకేషన్ కార్యక్రమంలో భాగముగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యపై అవగాహన కల్పించేందుకు ఆంధ్రాయూనివర్సిటీ డీన్ లు ప్రొఫెసర్ డి. లలిత భాస్కరి, ప్రొఫెసర్ టీవి కృష్ణలు, బయో కెమిస్ట్రీ ప్రొఫెసర్ పి రాధికలు పాల్గొని పలుఅంశాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతిరావు తెలిపారు.ఆంధ్ర యూనివర్సిటీ మన జిల్లాలో ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించడం ఇదే మొదటిసారని తెలిపారు. కావునఈకార్యక్రమంలో పార్వతీపురం చుట్టు ప్రక్కల ఉండే జూనియర్ కళాశాల, హైస్కూల్లు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనాలని అవగాహన పొందాలని కోరారు.

4న మంత్రి లోకేష్ భామిని రాక

రాత్రి బస పార్టీ కార్యకర్తలతో ముఖాముఖి

విశాలాంధ్ర-సీతంపేట/కొత్తూరు : విద్యా శాఖా మంత్రి. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈనెల 4న భామిని కేంద్రం రానున్నారు ఇందుకు సంబందించి టూర్ షెడ్యూల్ విడుదల అయింది. రోడ్డు ద్వారా 4వ తేదీ (గురువారం) సాయంత్రంకి భామిని మంత్రి లోకేష్ చేరుకుంటారు. ఆ రోజు రాత్రి పార్టీకి చెందిన ముఖ్య శ్రేణులు తో పార్టీ విషయాలు పై మాట్లాడు తారు రాత్రి బస చేసి తరువాత రోజు 5తేదీ ఉదయం 10 గంటల నుండి ఇక్కడ మోడల్ స్కూల్లో నిర్వహించనున్న మేఘపేరెంట్స్ మీటింగ్లో సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కూడా పాల్గొంటారు.

డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలి

అభ్యుదయ సైకిల్ యాత్రలో వక్తలు...

విశాలాంధ్ర-సాలూరు : డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు ప్రతీ పౌరుడు కృషిచేయాలని ఎంపిడిఓ గొల్లపల్లి పార్వతి పిలుపునిచ్చారు. మంగళవారం మామిడిపల్లి గ్రామంలో రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్ను వ్యతిరేకిస్తూ జరిగిన అభ్యుదయ సైకిల్ యాత్రలో పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన అవగాహన సదస్సులో కొఠియా సిఐ క్రాంతికుమార్ ,వైద్యాధికారి శివకుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో మంచి మార్పుకోసం అభ్యుదయ సైకిల్ యాత్రను పోలీసు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని అభిప్రాయపడ్డారు,పోలీసుల సేవలను కొనియాడారు.దేశ భవిష్యత్ అంతా యువత చేతిలో ఉందని,అటువంటి యువత భవిష్యత్ను కాపాడేందుకు విద్యాసంస్థలను మత్తు రహిత ప్రాంతాలగా మార్చాల్సిన అవశ్యకత ఉందన్నారు.యువత భవిష్యత్ ను రక్షిస్తూ డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు అందరూ తమవంతు బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.కొఠియా సిఐ క్రాంతికుమార్ మాట్లాడుతూ గంజాయి మరియు మాదకద్రవ్యాల నిర్మూలన పై ప్రజలు,యువత,విద్యార్థుల తో మమేకమై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.గంజాయిని నిర్మూలించడం లో పోలీసులు,ప్రజల భాగస్వామ్యం బలపడాలన్నారు.విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి ఆదేశాలతో మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలను ప్రజలకు వివరించి,నిలువరించాలనే సంకల్పంతో అభ్యుదయ సైకిల్ యాత్ర పేరిట పాయకరావుపేట నుండి ఇచ్చాపురం వరకు సుమారు 1000 కిలోమీటర్లు యాత్ర నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోలీసుశాఖ కృషిచేస్తుందని తెలిపారు. గంజాయ్కి గుడ్బై చెబితేనే ఆరోగ్యకరమైన సమాజానికి హాయ్ చెప్పవచ్చని తెలియజేశారు.అభ్యుదయ యాత్ర మూడవరోజు సాలూరు పట్టణం నుండి మామిడిపల్లి, శంబర మీదుగా మక్కువ చేరుకుంటుందన్నారు. గంజాయి అమ్మినా, కలిగివున్న, తరలించినా నేరమేనని తెలిపారు. ప్రజలు గంజాయి మరియు ఇతర అసాంఘిక కార్యక్రమాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే 1972కు, 100/112కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేసారు.వైద్యాధికారి శివకుమార్ మాట్లాడుతూ యువత మత్తుపదార్థాల బారిన పడి అనారోగ్యం పాలు కాకూడదని సూచించారు.కార్యక్రమం లో పాల్గొన్న వారందరితో డ్రగ్స్ వాడకాన్ని వ్యతిరేకిస్తున్నామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో మామిడిపల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, నాయకులు సువ్వాడ రామకృష్ణ, బూస తవుడు, సువ్వాడ భరత్ శ్రీనివాస్, పెద్దింటి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

అర్హత కలిగిన గృహ లబ్ధిదారులకు సర్వే గడువు పొడిగింపు

టిడిపి మండల అధ్యక్షులు పోతూరు కొండలరావు

విశాలాంధ్ర-జీకే వీధి : మండలంలో గత నెల నుండి ఇల్లులు లేని పేదల కు ఇండ్ల సర్వే చేపట్టారు ,గత నెల30 తో గడువు ముగిసినప్పటికీ ఈనెల 14వ తేదీ వరకు ప్రభుత్వం మరల ఇళ్ల సర్వే గడువు పొడిగించిందని అర్హత గల గృహ లబ్ధిదారులు జియో టాకింగ్ చేయించుకోవాలని టిడిపి మండల అధ్యక్షులు పోత్తూరు కొండలరావు అన్నారు. ఆయన మాట్లాడుతూ 16 పంచాయితీలో ఆయా గ్రామాల ప్రజలు ప్రభుత్వం ఈనెల 14వ తేదీ వరకు ఇల్లు లేని నిరుపేదలకు సర్వే చేయించుకొనుటకు అవకాశం కల్పించిందని అందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, అధికారులు ప్రతి పంచాయతీ పరిధిలో ఉన్న అన్ని గ్రామాలకు సర్వేకు వస్తారని ప్రజలు వారికి సహకరించాలని గృహ లబ్ధిదారులకు ఆయన కోరారు.

జిల్లాలో పరిశ్రమ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయండి

కలెక్టర్ ఎ.ఎస్.దినేష్కుమార్ పిలుపు

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : జిల్లాలో, మండల స్థాయిలో చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసే విధంగా రూపకల్పన చేయాలని, జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్కుమార్ పిలుపునిచ్చారు. జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పరిశ్రమలు, మైన్స్ అండ్ జియాలజి, పౌరసరఫరాలు, గృహ నిర్మాణం, సంక్షేమం, విద్యా శాఖల పనితీరుపై జిల్లా కలెక్టర్ తన క్యాంపు కార్యాలయం నుండి మంగళవారం వర్చువల్గా సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఖనిజాల లభ్యత పై మండలాల వారీగా సమగ్ర సమాచారం తయారు చేయాలనీ , క్వారీల నిర్వహణలో ఆ ప్రాంత స్థానిక ప్రజలకు ఇబ్బంది లేకుండా నిర్వహించాలని, సమస్యలు ఉన్న చోట గ్రామ సభలు నిర్వహించి ప్రజల అభిప్రాయంతో సమస్య అధిగమించే ప్రణాళికలు రూపొందించాలనీ, క్వారీల నుండి వెలువడే కాలుష్య సమస్యను అధిగమించడానికి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులతో సమన్వయం చేసుకొని ఎంప్లాయిమెంట్, ఆదాయము జనరేట్ చేసుకునే విధంగా చూడాలన్నారు . కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సూక్ష్మ, మధ్య, చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా మండలాల వారీగా ఔత్సాహికులైన యువతకు వర్క్ షాప్ లను నిర్వహించి పరిశ్రమలు పెట్టే విధముగా ప్రోత్సహించాలన్నారు. గిరిజన ఉత్పత్తులైన కాఫీ, మిరియాలు, పసుపు, చిరుధాన్యాలు, అల్లం, చింతపండు మొదలగు సేంద్రియ ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. ప్రతి మండలానికి ఒక డిజిటల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ని మండల ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్గా నియమించడం జరుగుతుందని వారి ద్వారా ప్రతి మండలంలోని ఐదు నుండి పది ఇండస్ట్రియల్ యూనిట్స్ని ఏర్పాటు చేసే విధముగా ఔత్సాహికులను గుర్తించి ఆన్లైన్లో దరఖాస్తు చేసే విధముగా ప్రోత్సాహించాలన్నారు. జిల్లాలో ఎంఎస్ఎంఈ పరిశ్రమల అభివృద్ధికి మూడు ఐటిడిఏ పరిధిలోని మండల అభివృద్ధి అధికారులతో, డిజిటల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్కి ప్రత్యేకమైన శిక్షణా శిబిరాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో రేషన్ పంపిణీ లబ్ధిదారులందరికీ శతశాతం పంపిణీ చేయాలన్నారు. జిల్లాలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు పబ్లిక్ పరీక్షలలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని, అందుకు సమగ్ర ప్రణాళికలు జిల్లా విద్యాశాఖ అధికారులు తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, ఐ.టి.డి.ఏ. పి.ఓ. తిరుమాన శ్రీపూజ, రంపచోడవరం ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

సిమెంటు రహదారి నిర్మాణ పనులను సర్పంచ్ ప్రారంభం

విశాలాంధ్ర-చింతపల్లి : సిమెంటు రహదారి నిర్మాణ పనులకు సహకరించి సద్వినియోగం చేసుకోవాలని బలపం సర్పంచ్ కొర్ర రమేష్ నాయుడు అన్నారు. ఆ పంచాయతీ గుంజీవీధి గ్రామంలో ఫిఫ్త్ ఫైనాన్స్ నిధులతో 95 మీటర్ల సిమెంటు రహదారి నిర్మాణ పనులను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల పంచాయితీ అయిన బలపం పంచాయతీలోని గుంజి వీధి గ్రామంలో సిమెంటు రహదారి నిర్మాణం లేక గ్రామస్తులు పడుతున్న ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని ఫిఫ్త్ ఫైనాన్స్ నిధులతో 95 మీటర్ల సిమెంటు రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈనిర్మాణ పనులకు గ్రామస్తులు సహకరించాలని, తద్వారా నిర్మితమైన రహదారిని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా గ్రామస్తులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రామారావు, రామకృష్ణ, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ నిధులతో అంబేద్కర్ పార్కులో బోర్వెల్

విశాలాంధ్ర-అరకులోయ : జిల్లా పరిషత్ నిధులతో అరకులోయ అంబేద్కర్ పార్కులో మంచినీటి బోరును అరకు లోయ జడ్పిటిసి సభ్యురాలు శెట్టి రోషిణి మంజూరు చేశారు. కొన్ని సంవత్సరాలుగా అంబేద్కర్ పార్కులో మంచినీటి బోరు వేయించాలని ఎన్ని మార్లు గతంలో ఉన్న ప్రజాప్రతినిధులకు విన్నవించిన్నప్పటికి ఈ సమస్య పరిష్కారం కాలేదు. దీంతో అంబేద్కర్ పార్క్ లో ఏ పని చేయాలన్నా నీరు లేక ఆటంకం ఏర్పడేది. అందరికీ ఉపయోగపడే అంబేద్కర్ పార్కులో మంచినీటి బోరు మంజూరు చేయాలని అరకులోయ అంబేద్కర్ సంక్షేమ సేవా సంఘం ప్రతినిధులు ఇటీవల జడ్పిటిసి సభ్యురాలు శెట్టి రోషిణి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన జెడ్పిటిసి తన హాయంలోనే బోరు వేస్తానని హామీ ఇచ్చారు. హామీ ఇచ్చిన కొద్ది రోజుల్లోనే బోర్ వెల్ ను మంజూరు చేశారు. మంగళవారం బోర్వెల్ వాహనం ను తెప్పించి దగ్గరుండి బోరు వేయించారు. దీంతో ఎట్టకేలకు అంబేద్కర్ పార్కులో నీటి సమస్య పరిష్కారమైంది. బోర్ వేల్ మంజూరు చేసిన జెడ్పిటిసి సభ్యురాలు శెట్టి రోషినణికి అంబేద్కర్ సంక్షేమ సేవా సంఘాల ప్రతినిధులు,స్థానికులు, అభినందించారు.

ప్రజా ఆరోగ్యం పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ విజయ్ మోహన్

విశాలాంధ్ర-గరుగుబిల్లి : ప్రజా ఆరోగ్యం పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ విజయ్ మోహన్ సూచించారు. ఈమేరకు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను మంగళవారం సందర్శించిన జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ విజయ్ మోహన్ పలు విభాగాలను తనిఖీ చేశారు. ల్యాబ్, మందులు, టీకా నిల్వలు, ఒపి రికార్డులు, వార్డు పరిశీలించారు. ల్యాబ్లో నమోదవు తున్న పరీక్షల నివేదికలను పరిశీ లించి జ్వరాలు గుర్తిస్తే అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. అక్కడకు వచ్చిన రోగులతో ఆయన మాట్లాడి ఆరోగ్య పరిశీలన చేశారు. కుక్క కాటు,పాము కాటు మొదలగు అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన మందులు, ప్రథమ చికిత్స అందు బాటులో ఉంచాలన్నారు. హైరిస్క్ గర్భిణీలను గుర్తించడంలో సిబ్బంది అలసత్వం వహించరాదని, ప్రసవ సమయం దగ్గర పడే కొద్దీ వారి ఆరోగ్యం పట్ల నిశిత పరిశీలన ఉండాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. అదే విధంగా నవజాత శిశువుల పర్యవేక్షణ ఉండాలని, ప్రమాదకర సూచి కలు గుర్తించిన వెంటనే ఎస్ ఎన్ సియులో అడ్మిట్ చేయించాల న్నారు.ఈకార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎస్ ఎం కె తిరుమలప్రసాద్, వైద్య సిబ్బంది చింతాడ ఉదయకుమారి, ఎస్ జగదీశ్వరి, దాసరి మృత్యుంజయరావు, తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రూ.2.88 లక్షల పింఛన్ల సొమ్ముతో వెటర్నరీ అసిస్టెంట్ పరార్..!

పోలీసులకు, ఎంపీడీవోకు గ్రామస్తులు ఫిర్యాదు

విశాలాంధ్ర-కొయ్యూరు : నెలనెలా కూటమి ప్రభుత్వం అందించే ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల సొమ్మును పంపిణీ చేయకుండా ఆ గ్రామ పంపిణీదారుడైన వెటర్నరీ అసిస్టెంట్ పరారైన సంఘటన చోటు చేసుకుంది. పింఛన్ల సొమ్ము పంపిణీ చేయాల్సిన సదరు వేటనరీ అసిస్టెంట్ కు ఎన్నీ ఫోన్లు చేసిన తిరిగి ఫోన్ లిఫ్ట్ చేయకపోవటంతో వెటనరీ అసిస్టెంట్ పరారైనట్లుగా ఆ గ్రామస్తులు అంతా భావించి మండల అభివృద్ధి అధికారికి, పోలీసులకు పిర్యాదు చేసినట్టు తెలిపారు. కొయ్యూరు మండలంలోని ఎం.మాకవరం సచివాలయం పరిధిలో చింతలపూడి గ్రామానికి పంపిణీ చేయాల్సిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లను మధ్యాహ్నం దాటిన వేటనరీ అసిస్టెంట్ రాకపోవటంతో ఆతను పరారైనట్లు భావించి కలకలం లేవడంతో స్థానిక పోలీసులకు, ఎంపీడీవో కు పిర్యాదు చేసినట్టు గ్రామస్తులు తెలిపారు. చింతలపూడి పంచాయితీ లోని లోద్దిపాకల, లుబర్తి గ్రామాలలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు దాదాపు రూ.2.88లక్షల రూపాయిలు పంపిణీ చేయాల్సి ఉంది. అయితే నెల నెల పింఛన్లు పంపిణీ చేసే వేటనరీ అసిస్టెంట్ ఒకటో తేదీన రాకపోవటం అతను అదృశ్య మయ్యాడనీ అనుమానం వ్యక్తం చేశారు. దీంతో ఆయన 1వ తేదీ సాయింత్రం వరకు రాకపోవటం తో గ్రామస్తులు అంతా ఎంపీడీవో, పోలీసులకు పిర్యాదు చేసినట్టు తెలిపారు. వేటనరీ అసిస్టెంట్ కోసం సంభదిత సచివాలయం కార్యదర్శి, మరియూ ఆ గ్రామస్తులు ఎన్ని ఫోన్లు చేసినా లిఫ్ట్ చేయకపోవటంతో అందరూ అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఫోన్ లిఫ్ట్ చేయక, ఆఫీస్ కి రాక పింఛన్ల సొమ్ము తో వేటనరీ అసిస్టెంట్ ఏమైనట్టు అని సర్వత్రా ఉత్కంఠ రేపటం తో ప్రత్యామ్నాయంగా పోలీసులకు, ఎంపీడీవోకు పిర్యాదు చేసినట్టు చింతలపూడి పంచాయితీ గ్రామస్తులు, కార్యదర్శి తెలిపారు. దీనిపై ఎంపీడీవో ను వివరణ కోరగా ఈ విషయం తన దృష్టికి వచ్చిందని, పై అధికార్లకు తెలియజేసినట్టు ఎంపీడీవో జీవిడి ప్రసాద్ తెలిపారు.

కంగారుసోలలో మంచినీటి సౌకర్యం కల్పించాలి

సీపీఐ మండల కార్యదర్శి సింహాంచలం

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : మండలంలోని గసభ పంచాయితీ కంగారు సోల గ్రామంలో మంచినీటి సౌకర్యం కల్పించాలని సిపిఐ మండల కార్యదర్శి కె. సింహాచలం డిమాండ్ చేశారు. మంగళవారం కంగారు సోల గ్రామంలో ఆయన సందర్శించి గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు వినియోగిస్తున్న ఊటగడ్డ నీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మంచినీటి సౌకర్యం లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. మంచినీటి కోసం కిలోమీటర్ దూరంలో ఉన్న కొండ వాగుల నుంచి వచ్చే ఊటనీరును గ్రామస్తులు వినియోగిస్తున్నారని చెప్పారు. గత్యంతరం లేక ఊటగడ్డ నీరు వినియోగించి పలురోగాల బారిన పడుతున్నారని చెప్పారు. ఈ విషయంపై అధికారులు స్పందించి గ్రామంలో మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

శతశాతం ఉత్తీర్ణతయే లక్ష్యం : జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీరావు

విశాలాంధ్ర-దుంబ్రిగుడ :పది పరీక్షల్లో శతశాతం ఉతీర్ణతయే లక్ష్యంగా యాజమాన్యం కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మజీరావు అన్నారు. మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాల సమావేశ మందిరంలో ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించారు చిన్నారుల విద్యా ప్రగతితోపాటు, వారి మానసిక అభివృద్ధికి తోడ్పాటునందించాలన్నారు. మెగా తల్లిదండ్రుల సమావేశాన్ని పగడ్బందిగా నిర్వహించి ఉత్సవంలా నిర్వహించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. అనంతరం బాలికల పాఠశాలలోని పది విద్యార్థులకు పలు ప్రశ్నలను సంధించారు. విద్యార్థినిల సమాధానంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

హమలీల వేతన బకాయిలపై ఆందోళన

విశాలాంధ్ర-జి.మాడుగుల : హమలీల వేతన బాయిలు చెల్లంచాలని స్థానిక ఎంఎల్సీ పాయింట్ వద్ద మంగళవారం రెండో రోజు ఆందోళన చేపట్టారు. ఎఐటీయూసీ జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి వి.పండుబాబు ఆధ్వర్యంలో విధులకు బహిష్కరించారు. ఈ సందర్భంగా పండుబాబు మాట్లాడుతూ.. హమలీల వేతనాల బకాయిలు చెల్లించక అవస్థలు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. జీసీసీ అధికారుల నిర్లక్ష్యంతోనే వేతనాలు చెల్లింపుల్లో జాప్యం జరిగిందని వారు ఆరోపించారు. వేతన బకాయిలను అడిగితే పొంతన లేమి సమాదానాలు చెబుతున్నారని విమర్శించారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి రెండుల నెలల బకాయి వేతనలు విడుదల చేయాలని, లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కె.బాబురావు, జి.శ్రీనుబాబు, నానిబాబు, కెశ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

పిఎల్‌జిఏ వారోత్సవాల సందర్భంగా అప్రమత్తమైన పోలీస్ సిబ్బంది

విశాలాంధ్ర-చింతూరు : పీపుల్స్ లిబరేషన్ గేరెల్లా ఆర్మీ వారోత్సవాలు 2వ తేది నుండి 8వ తేదీ వరకు నిర్వహిస్తున్న సందర్భంగా చింతూరు పోలీసులు అలర్ట్ అయ్యారు. ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో చింతూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తున్నారు. చింతూరు నుండి ఏడుగురాళ్లపల్లి మీదుగా భద్రాచలం వెళ్లే వాహనాలను కూనవరం మీదుగా మళ్ళిస్తున్నారు. అలాగే రాత్రుళ్ళు నడిచే ఆర్టీసీ బస్సు సర్వీసులు రద్దయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గిరిజన కుగ్రామాలలో అపరిచిత వ్యక్తులు ఎవరైనా సంచరించితే తమకు సమాచారం అందించాలని ఎస్సై కోరారు. పోలీస్ సిబ్బంది, సిఆర్పిఎఫ్, ఏఎస్ఎస్ నేతృత్వంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పహారా కాస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మండల అధికారులను మర్యాదపూర్వకంగా కలసిన యటపాక వైస్సార్సీపీ నాయకులు

విశాలాంధ్ర-ఎటపాక : ఎటపాక నూతనంగా బాధ్యతలు చేపట్టిన మండల అధికారులను వైఎస్సార్ సీపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసారు. ఎంపీడీఓగా భాధ్యతలు స్వీకరించిన విజయ్ దత్‌ని, తహసీల్దార్ శ్రీనివాస్ గారిని మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. మండల వైస్సార్సీపీ నాయకులు మండలంలో పలు సమస్యలను ఈ సందర్భంగా తహసీల్దార్, ఎంపీడీఓకి వైస్సార్సీపీ నాయకులు వివరించారు. మండలంలో ఉన్న ప్రజాసమస్యల పట్ల అంకితభావంతో పని చేసి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటామని ఈ సందర్భంగా వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి కురినాల వెంకటేశ్వర్లు (బుజ్జి), మండల మహిళా అధ్యక్షురాలు గుడిమల్ల నాగలక్ష్మి, గుండాల ఉపసర్పంచ్ తోట శశికుమార్, పిచుకలపాడు సర్పంచ్ బాధావత్ రాంబాబు, వైస్సార్సీపీ మండల నాయకులు దాసరి సరేష్, ముత్తిబోయిన రాము, గుండి రాము, కురినాల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎంపీపీ రామారావు

విశాలాంధ్ర-గరుగుబిల్లి : రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఈమేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల కోసం పలు కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు అన్నారు.ప్రస్తుత రబీ సీజన్ కు సంబంధించి ప్రభుత్వం మంజూరు చేసిన మినుము విత్తనాలను మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రైతులకు పంపిణీ చేశారు.ఈసంద ర్భంగా జరిగిన సమావేశంలో మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఉచితంగా అందజేస్తున్న మినుము విత్తనాలను రైతులు వినియోగించుకోవాలి కోరారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి, మండల వ్యవసాయ శాఖ అధికారి తట్టికోట జ్యోత్స్న, ఎంపిటిసి సభ్యులు మరడాన సింహాచలం నాయుడు,గుంట్రెడ్డి అన్నపూర్ణమ్మ, రౌతు రామినాయుడు, బోను చంద్ర శేఖరరావు, నల్ల శ్రీనివాసరావు, గుంట్రెడ్డి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

జన విజ్ఞానవేదిక స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-కూనవరం : జనవిజ్ఞాన వేదిక ఆంధ్రప్రదేశ్ మరియు యు. టి. ఎఫ్. సహకారంతో ఈనెల 7 న జరిగే నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ కొరకు దరఖాస్తు చేసుకున్న కూనవరం, మర్రిగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదుతున్న విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా అల్లూరి జిల్లా జనవిజ్ఞానవేదిక ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్, మున్సిపల్, ఎయిడెడ్, మండల పరిషత్ ప్రాథమికోన్నత మరియు ఆదర్శ పాఠశాలలో వసతి సౌకర్యాలు లేని విద్యార్థులు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలకు హాజరు అయ్యే పేద విద్యార్థులకు ఈ మెటీరియల్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యం. రాంబాబు, సుబ్బారావు, ప్రధానోపాధ్యాయులు అప్పారావు, చందు,శేఖర్ మర్రిగూడెం పాఠశాల ఉపాధ్యాయులు కామేష్, శాంతి,రాధా తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలు



విశాలాంధ్ర-కొమరాడ : కొమరాడ స్టేషన్ వద్ద వాహనాల తనిఖీలు కొమరాడ పోలీస్ స్టేషన్ వద్ద మంగళవారం సాయంత్రం ఎస్సై కే నీలకంఠ ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాల తనిఖీ నిర్వహించారు సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నాకాబంది భాగంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నామని ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహనం నడిపే ప్రతి ఒక వ్యక్తికి లైసెన్స్ ఉండాలని లేదంటే చట్టపరంగా చర్యలు తప్పవని అలాగే అక్రంగా గంజాయి మద్యం నాటు సారా వంటి మత్తు పదార్థాలు ఎవరైనా అక్రమంగా రవాణా చేసి దొరికితే ఎంతటి వరకైనా చర్యలు తప్పు అని ఆయన అన్నారు ఈ తనిఖీల్లో శిక్షణ ఎస్ఐలు ఉన్నారు.

ఈ నెల 7న హైందవ సభ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఈనెల 7వ తేదీన స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో హైందవ సభను నిర్వహిస్తున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు తెలిపారు.ఈ సందర్భంగా కరపత్రాన్ని విడుదల చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని రక్షించేందుకు 1925లో ఆర్ ఎస్ ఎస్ ను స్థాపించడం జరిగిందని హిందూ సంస్కృతి, హిందూ ధర్మం, సమాజాన్ని పరిరక్షించడమే ఆర్ ఎస్ ఎస్ ధ్యేయం అన్నారు. ఆర్ఎస్ఎస్ ఏర్పడి వంద సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ప్రతీ జిల్లాలో హైందవ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సభలో హిందువులందరు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా హైందవ అధ్యక్షులు రవికుమార్, ఆకుల. శ్రీనివాసరావు, నాగిరెడ్డి. సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్తులకు శునకాల కాట్లు

వ్యాక్సిన్ కోసం కుక్కల బాధితులు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : మండలంలోని ఏ గ్రామంలో చూసినా గ్రామ సింహాలు విచ్చలవిడిగా సంచరిస్తున్నాయి. ఈ కుక్కల యొక్క బాధ్యతల సంఖ్య కూడా తారా స్థాయిలోనే ఉంది. అనేక పంచాయతీ పరిధిలో గల గ్రామాల్లో ప్రజలకు కుక్కలు కాట్లు (కరుస్తున్నాయి) వేస్తున్నాయి. కుక్క కాటు మూలంగా రాబిస్ వ్యాధి సోకే ప్రమాదం ఉండడంతో బాధితులు సమీపంలో గల పీహెచ్సీలకు వైద్యం కోసం బారులు తీరుతున్నారు. గడిచిన 10 రోజుల నుంచి కుక్కకాటు బాధితుల సంఖ్య గణనీయంగా పెరిగిందని ఆయా పీహెచ్సీ వర్గాలు కూడా చెబుతున్నాయి. పెద్ద బండపల్లి పీహెచ్సీ పరిధిలోని గడిచిన 15 రోజుల నుంచి సుమారు 30 మంది కుక్కకాటు బాధితులు చికిత్స కోసం వచ్చారు. వీరిలో అత్యధిక శాతం సంఘం వలస, పుట్టూరు, సూడిగం గ్రామాలకు చెందిన వారు ఉండడం గమనారం. ఆయా గ్రామాల్లో సునకాలు విచ్చలవిడిగా సంచరిస్తూ గ్రామ ప్రజలతో పాటు ద్విచక్ర వాహనాలపై రాకపోకల సాగిస్తున్న వారికి కరుస్తున్నాయి. సంఘం వలస గ్రామంలోని ఒక్కరోజులోనే కుక్కకాటు బాధితులు ఐదుగురు ఉన్నారంటే, ఆ గ్రామంలో సునకాల బెడద, మనుషులపై దాడులు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. ఎక్కడికి అక్కడ కుక్కలు ప్రజలపై దాడులు చేస్తున్న వాటిని నియంత్రించే పనిలో మాత్రం ఆయా సచివాలయ సిబ్బంది జాడ లేకపోవడం విచారకదం. గడిచిన శీతాకాల సీజన్లో కుక్కల సంతతి ప్రత్యుత్పత్తి జరుగుతుంది. ఈ పరిస్థితుల్లో వాటిని నియంత్రించడం అదుపు చేయడంలో సచివాలయ సిబ్బంది విఫలమయ్యారని చెప్పాలి. ఏ గ్రామంలో చూసిన 20 నుంచి 50 వరకు వీటి సంఖ్య ఉంది. దీని మూలంగానే మనుషులపై దాడులు చేయడం, కరవడం వంటివి జరుగుతున్నాయని పలువురు పశువైద్య అధికారులు చెబుతున్నారు. గతంలో గ్రామ సింహాలను కట్టడి చేసేందుకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి వాటి సంతతి జరగకుండా ఆపరేషన్లు చేసేవారు. అలాగే మనుషులకు కరిసిన ఎటువంటి ప్రమాదం జరగకుండా ముందస్తుగానే వ్యాక్సిన్లు వేసేవారు. అంతేకాకుండా అధిక సంఖ్యలో కుక్కలు తిరిగే పంచాయితీల్లో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి వాటిని ప్రాణాలతో పట్టుకొని ఇతర ప్రాంతాల్లో విడిచిపెట్టే ప్రక్రియ జరిగేది. ఈప్రక్రియ అంతా ఈ మధ్యకాలంలో గ్రామస్థాయిలో జరగకపోవడంతో సునకాల సంతతి అధికమై ఎక్కడికక్కడ గుంపులు గుంపులుగా అవి సంచరిస్తూ మనుషులపై దాడులు చేస్తున్నాయి. కుక్క కాటు బాధితులకు ప్రభుత్వపరంగా ఏ.ఆర్.వి వ్యాక్సిన్ ఇస్తారు. గాయం తీవ్రతను బట్టి నాలుగు దశలో విభజిస్తారు. క్యాటగిరి 1 క్రింద కుక్కకాటు బాధితులకు ప్రథమ చికిత్స అందించి గాయాన్ని శుభ్రపరిచి వాళ్ళు జాగ్రత్తలు చెబుతారు. క్యాటగిరి టు, త్రీ కింద విభజిస్తే అటువంటి బాధితులపై ప్రత్యేక దృష్టిసారించి, వ్యాక్సిన్ తోపాటు కొన్ని జాగ్రత్తలు పాటించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంటుంది. వైద్యుల సూచన మేరకు సమయానికి వ్యాక్సిన్ వేసుకోవడం కొన్ని జాగ్రత్తలు పాటించడం ఈ బాధితులకు తప్పనిసరి. లేదంటే ర్యాబిష్ వ్యాధి సోకి ఒక దశలో ప్రాణాలు పోయే పరిస్థితి కూడా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత సచివాలయ అధికారులు గ్రామ సింహాలపై దృష్టి సారించి వాటిని నియంత్రించి ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని చెప్పాలి.

కేసు దర్యాప్తు అన్ని కోణాల్లో జరుగుతుంది: జిల్లా ఎస్పీ మాధవ్‌రెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం : మంత్రి పిఏపై, మంత్రికుమారునిపై మహిళ చేసిన ఆరోపణలపైన, సదరు మహిళపై పిఏ చేసిన ఫిర్యాదులపై కేసు దర్యాప్తుచేసి అన్ని కోణాల్లో వేగవంతంగా దర్యాప్తు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సాలూరు పట్టణానికి చెందిన మహిళకు ఉద్యోగం ఇప్పిస్తానని మంత్రి అనధికార పిఏ ఆర్థికంగా దోచుకొని, లైంగిక వేదింపులకు గురిచేశారని మహిళా ఇచ్చిన పిర్యాదు మేరకు, అదేవిధంగా మంత్రి కుమారుడి మీద, పిఏ మీద అసత్య ప్రచారాలు చేస్తూ ఒక మీడియా పరంగా ఆమహిళ కుట్రపూరిత ధోరణితో వేదింపులకు గురిచేసినట్టు ఆధారాలున్నాయి (వాట్సప్ స్క్రీన్ చాట్లు) అని అసత్యఆరోపణలు చేస్తూ, సామజిక మాధ్యమాలలో తప్పుగా ప్రచారం చేసారని, ఆమెచేసిన అభియోలన్ని అసత్యమని, మంత్రి కుటుంబము మరియు పిఏ ప్రతిష్టను భంగం కల్గించే విధంగా ఆమె అసత్య ఆరోపణలు చేస్తున్నారని పిర్యాదు చేయగా, ఇరువర్గాలవారు ఇచ్చిన పిర్యాదుల మేరకు సాలూరు పట్టణ పోలీస్ స్టేషన్ నందు కేసులను ఇప్పటికే నమోదుచేసినట్లు జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రెండు కేసులకు సంభందించిన ఆధారాలను దర్యాప్తు కోణంలో భాగంగా ఫోరోన్సిక్ నిపుణుల అభిప్రాయం కొరకు పంపడముజరిగిందని, సరైన సాక్షాధారాలతో సమగ్రమైన దర్యాప్తు చేస్తున్నామని, సాంకేతికంగా అన్నికోణాలలో లోతుగా దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. చట్టప్రకారం విచారణ జరిపి, సమగ్రమైన ఆధారాలతో దోషులను గుర్తించి వారిపై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈదర్యాప్తులో ఎటువంటి రాజకీయ ప్రలోభాలు లేవని, అటువంటి వాటికి ఆస్కారం ఇవ్వబోమని, పోలీస్ అధికారులు ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తున్నా రనేది అవాస్తమని, నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తున్నామని, జిల్లా ఎస్పీ ఎస్. వి. మాధవ్ రెడ్డి ప్రకటనలో తెలియజేశారు.

నైపుణ్యాభివృద్ధి శిక్షణ ద్వారా కల్పించే ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోండి

సిఆర్పిఎఫ్ 234 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ శ్రీనివాసన్

విశాలాంధ్ర-చింతపల్లి : నిరుద్యోగులైన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే సి ఆర్ పి ఎఫ్ సదుద్దేశమని సిఆర్పిఎఫ్ 234 పటాలానికి చెందిన అసిస్టెంట్ కమాండెంట్ ఎస్ శ్రీనివాసన్ అన్నారు. సిఆర్పిఎఫ్ 234 బెటాలియన్ కమాండెంట్ మనోజ్ కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో జాతీయ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాన్ని (నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం) నిర్వహించారు. ఈ సందర్భంగా చింతపల్లి జీకే వీధి మండలాలకు చెందిన 40 మంది నిరుద్యోగ యువతకు సీఎంసీ లేబరేటరీ ద్వారా రెండు నెలల పాటు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా చింతపల్లి, జికెవిధి మండలాల్లోని రాళ్లగెడ్డ, పెదవలస, గుర్తేడు ప్రాంతాలకు చెందిన 40 మందిని ఎంపిక చేశారు. వీరిలో 15 మంది యువతులు కాగా, 25 మంది యువకులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ నిమిత్తం వీరందరినీ విశాఖపట్నం తీసుకు వెళ్ళనున్నట్లు తెలిపారు. వీరందరికీ అయ్యే ఖర్చును సివిక్ యాక్షన్ ప్రోగ్రాం ద్వారా సిఆర్పిఎఫ్ భరిస్తుందని సిఆర్పిఎఫ్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నంకి చెందిన సిఎంసి లేబరేటరీస్ ఎండి జగదీష్ రావు, డైరెక్టర్ ఐ ఎస్ రావు, సిఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ ఏ ఎం ఇలప్పన్, స్థానిక సివిల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం వినోద్ బాబు, సబ్ ఇన్స్పెక్టర్ వి. వెంకటేశ్వరరావు లతోపాటు నైపుణ్యాభివృద్ధి శిక్షణకు ఎంపిక చేసిన యువతీ, యువకులు పాల్గొన్నారు.

వ్యాధి లక్షణాలు స్పష్టంగా గుర్తించే లక్ష్యంగా సర్వేలు చేపట్టాలి

డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కరరావు

విశాలాంధ్ర - సీతంపేట/భామిని: ఆరోగ్య సర్వేలు పారదర్శకంగా నిర్వహించి వ్యాధి లక్షణాలు స్పష్టంగా గుర్తించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు స్పష్టం చేశారు. భామిని పి.హెచ్.సి.ని ప్రోగ్రాం అధికారులతో కలిసి మంగళవారం సందర్శించారు. ఆసుపత్రిలో సేవలపై ఆరా తీసి మందులు, వైద్య పరీక్షల లభ్యతపై తెలుసుకున్నారు. అనంతరం ఆశాడే కార్యక్రమంలో పాల్గొని గ్రామీణ వైద్య సేవలపై సమీక్షించారు. మాతా, శిశు ఆరోగ్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలు తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. తల్లిపాలు ఆవశ్యకతపై అవగాహన పెంపొందించాలని, అలాగే పిల్లల వయసు పెరిగే కొద్దీ పోషకాల అవసరమవుతాయని, అందుకు కాంప్లిమెంటరీ ఫీడింగ్ పై తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. పి.హెచ్.సీల్లో ప్రసవాలు ఎక్కువగా జరిగేలా కార్యాచరణ చేయాలన్నారు. ఆర్.బి.ఎస్.కె,ఎన్.సిడి,టిబి, లేప్రసీ, శాన్స్, ఫీవర్ సర్వేలు పక్కాగా నిర్వహించి సకాలంలో వ్యాదులను గుర్తించాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఆరోగ్య సమస్యలను సత్వరమే తెలియజేయడంలో ఆశ లు కీలకమని అన్నారు. ప్రజారోగ్యం దృష్ట్యా సిబ్బంది అన్ని వేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలందజేయడంలో జాప్యం లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.విజయపార్వతి, జిల్లా ఆర్.బి.ఎస్.కె అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు, ప్రోగ్రాం అధికారి డా.సూర్యకౌశిక్, డిఎంఓ సత్యన్నారాయణ, వైద్యాధికారులు డా. సంతోషిలక్ష్మి, డా. భార్గవ నాయుడు, సబ్ యూనిట్ అధికారి తిరుపతిరావు,సూపర్వైజర్ గౌరీశ్వరి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

షేరిన్ అల్లూరి ట్రైబుల్ హెల్త్ కౌన్సిల్ సొసైటి సేవలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా స్థానిక ఎంపిడివో కార్యాలయంలో షేరిన్ అల్లూరిట్రైబల్ హెల్త్ కౌన్సిలింగ్ సిబ్బంది ఎంపిడివో ఇమ్మాన్యేల్ను మర్యాద పూర్వంగా కలిశారు. ఏజెన్సీ ప్రాంతంలో ఎక్కువ శాతం ప్రజలు , టైపాయిడ్ బారిన పడుతున్నారు. వాటి నివారణ కొరకు సెరీన్ అల్లూరి ట్రైబల్ హెల్త్ కౌన్సిలింగ్ సొసైటి స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ప్రజలకు టైపాయిడ్ గురించి గ్రామంలో అవగాహన కలిగిస్తూ టైపాయిడ్ విషజ్వరాలు గ్రామలలో - విజృంభించకుండీ ఉండెందుకు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రజలకు సెరీన్ సేవ సంస్థ సిబ్బంది. అవగాహన కల్గించాలని ఎంపిడివో ఇమ్మానేయులు సూచించారు. ఎంపిడివో షేరిన్ అల్లూరి ట్రైబల్ హెల్త్ కౌన్సిలింగ్ సొసైటి వారు గిరిజనులకు ఆరోగ్యం పట్ల సేవలు అందించేందుకు ముందుకు వచ్చినందుకు ఆయన అభినందించారు. ప్రజా ప్రతినిధులు, సర్పంచులు ప్రజలు వీరికి సహాయ సహకారాలు అందించాలని అన్నారు. మండల వైద్య అధికారులు సెరీన్ అల్లూరి ట్రైబల్ హెల్త్ కౌన్సిలింగ్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందనీ. ఈ సందర్భంగా వైద్య అధికారులు ఆదేశాల మేరకు ఈ సంస్థలో తమ వైద్య సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రమేష్ బాబు. మండల కోఆర్డినేటర్ బొర్రా రామారావు, ఎఫ్ ఓ లు రేవు దుర్గాప్రసాద్ భూమిక, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్సీడీసీ సర్వే పూర్తిస్థాయిలో జరగాలి

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం చేపట్టిన ఎల్సిడిసి సర్వే పక్కాగా చేపట్టి పూర్తి వివరాలను సేకరించాలని వైద్యులు సిహెచ్ శంకర్రావు అన్నారు. గత నెల 17వ తేదీ నుంచి ఈనెల 10వ తేదీ వరకు జరగనున్న ఈ సర్వే చిత్తశుద్ధిగా చేయాలని ఏఎన్ఎంలకు ఆశాలకు సూచించారు. మంగళ వారం మండలంలోని బందలుప్పి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యుల శంకర్ మాట్లాడుతూ కుష్టు వ్యాధి సర్వే తేదీన ప్రభుత్వం పెంచిందని క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే చిత్తశుద్ధిగా నిర్వహించి పూర్తి వివరాలు బాధితుల వివరాలు కుష్టి వ్యాధి గుర్తించే విధానము అవగాహన కల్పించారు. ఈనెల 21వ తేదీన జరగనున్న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, పోలియో రహిత సమాజం సృష్టించేందుకు ప్రతి ఒక్కరు దోహదపడా లన్నారు. ఈసమావేశానికి హెచ్‌విత్‌పాటు, పీహెచ్సీ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశాలు హాజరయ్యారు.

ఘనంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లు పంపిణీ

విశాలాంధ్ర-మారేడుమిల్లి : తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశానుసారం మరియు రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి మిర్యాల శిరీష దేవి సూచనల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి మండలంలోని టిడిపి మాజీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు ఆధ్వర్యంలో సున్నంపాడు పంచాయితీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం ద్వారా ఇంటింటికి పెన్షన్ అందజేశారు.డిసెంబర్ నెల మొదటి తేదీన లబ్దిదారులకు పెన్షన్ అందటంతో లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేసారు. అదేవిధంగా లబ్దిదారులతో ముఖా ముఖిగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మారేడుమిల్లి మండల మాజీ ప్రధాన కార్యదర్శిగా సున్నంపాడు బూత్ కన్వీనర్‌గా పోడియం శ్రీనుబాబు, సున్నంపాడు పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షులు కురుసం బాపన్న దొర, సున్నంపాడు సచివాలయం సిబ్బంది, వెటర్నరీ అసిస్టెంట్ సవలం పార్వతి, కత్తుల శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేడు కృష్ణునిపాలెం ప్రత్యేక పంచాయతీపై అభిప్రాయ సేకరణ

విశాలాంధ్ర-దేవీపట్నం : పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులైన పూర్వం దేవీపట్నం మండలం లోని ముంపు ప్రాంత గిరిజనేతరులకు గోకవరం శివారు కృష్ణుని పాలెం వద్ద పునరావాసం కల్పించిన సంగతి విధితమే. గత నాలుగేళ్లుగా రెండు మూడు వీధుల కాలనీ వాసులు ఒక్కో గ్రామానికి చెందిన వారు కాగా అన్ని పంచాయతీ లకు చెందిన నిర్వాసితులు ఇక్కడ నివాసం ఉండేవారు. ఇప్పుడు అన్ని పంచాయతీ లకు చెందిన వారు ఇక్కడ నివాసం ఉండటం తో ఏదయినా సమస్య తలెత్తితే ఎక్కడకి వెళ్లాలో తెలియని పరిస్థితి. ఏదైనా సమస్య మీద కృష్ణుని పాలెం పంచాయతీ కి వెళితే సుమారు రెండు వేలు ఇంటి పన్ను కడితే తప్ప వెళ్లిన పనికి పరిష్కారం దొరకటం లేదు. పునరావాసం కు రాక మునుపు ఇంటి పన్నులు వంద రెండు వందలు నామ మాత్రం గా కట్టించు కోగా ఇప్పుడు వేలల్లో కట్టించు కుంటున్నారు నిర్వాసితుల అన్న జాలి చూపు ఏ ఒక్కరిలో లేదు. ఆధార్ కార్డుల్లో అడ్రస్ లు మార్చుకోవడానికి లేక ప్రభుత్వం వారు మైనార్టీ తీరిన కొందరికి పరిహారం ఇవ్వవలిసి ఉండగా కోల్పోయిన భూములకు ఇంకా నష్ట పరిహారం ఇవ్వలేదు. అది ఇంకా కోర్టులోనే ఉండగా ఎప్పటికి కోర్టు తీర్పు వస్తుందో ప్రభుత్వం పరిహారం ఎప్పుడు అందుతుందో అంటూ కొందరు ఎదురు చూస్తున్నారు. వచ్చేది ఎన్నికల సీజన్ కావడం తో ప్రత్యేక పంచాయతీ పై జరుగుతున్నా కస రత్తు లో భాగంగా ఈ అభిప్రాయ సేకరణను చేపడుతున్నారు.

బడ్జెట్ ప్రణాళిక తప్పనిసరి

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించేందుకు వార్షిక బడ్జెట్ ప్రణాళిక తప్పనిసరిగా ఉండాలని సి. సి సంజయ్ కుమార్ అన్నారు. మండల సమైక్య ఏపిఎం బలగ సన్నిబాబు ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని పులిగుమ్మి, లచ్చిరాజుపేట పరిధిలోగల డ్వాక్రా మహిళలకు సమావేశం నిర్వహించారు.ఇందులో ముఖ్యంగా ఎనిమిది రకాల శాఖలు ఉంటాయని, ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, సామాజిక భద్రత, ఆస్తుల సృష్టి, ప్రవర్తన మార్పు సుస్థిర జీవన పొదుపు, సామర్థ్యాల పెంపు, ఒక క్రమ పద్ధతిగా మనం ఎలా పెంచుకోవాలి, ఎలా సమకూర్చుకోవాలి అనే అంశంపై వివరించారు. వీటన్నిటికీ ప్రభుత్వం ఒక క్రమ పద్ధతిగా ప్రణాలిక తయారుచేయడం జరుగుతుంది. దీనివల్ల ప్రజలకు అన్ని ఉపయోగాలు ఉంటాయి మీరు అన్ని రంగాల వారీగా లాభం పొందవచ్చుని తెలియజేశారు. అనంతరం పోలీసు సిబ్బంది వారి నుండి పుట్టూరు సచివాలయ మహిళా పోలీస్ దేవకి మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరగాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎవరు కాల్ చేసిన ఓటీపీలు చెప్పరాదని గుడ్డిగా నమ్మి మీ యొక్క బ్యాంకు ఎకౌంటు ఖాతాలో ఉన్న డబ్బులు పోగొట్టుకోవద్దని తెలియజేశారు. అలాగే ఇప్పుడు యువత మాదక ద్రవ్యాల వలన తప్పుతావు పడుతున్నారు వారిని తల్లిదండ్రులుగా మీరే చక్కదిద్ది సమాజానికి మంచి పేరు తెచ్చేలా తయారుచేయాలని ఆమె సూచించారు. ప్రతి ఒక్కరు కూడా సెల్ ఫోన్‌లో దిశా యాప్ డౌన్లోడ్ చేసుకుని ఉంచుకోవాలని మహిళలందరూ కూడా ఇది మీ భద్రత కొరకని ఆమె తెలియజేశారు. ఈకార్యక్రమంలో పులుగుమ్మి సర్పంచ్ బేత వెంకటరమణ, వంగపండు సురేష్ హెచ్.సి. టి.వెంకటరమణ వెటర్నరీ సాయి లక్ష్మి వెలుగు వి.ఓ.ఏలు Apcnf స్టాఫ్ అంగన్వాడీస్ లచ్చిరాజుపేట గ్రామ పెద్దలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు

ఏకగ్రీవంగా ఏపీ ఎన్జీవో సంఘ ఎన్నికలు

విశాలాంధ్ర-పాలకొండ : ఏపీ ఎన్జీవో పాలకొండ తాలూకా ఉద్యోగుల సంఘం డివిజన్ ఎన్నిక మంగళవారం పాలకొండ ప్రెస్ క్లబ్లో ఏకగ్రీవంగా జరిగేయి ఎన్నికల అధికారులు వైవి సత్యనారాయణ విజయకుమార్ ఎన్నికలను పర్యవేక్షణ చేశారు,డివిజన్ అధ్యక్షుడుగా పైల ఈశ్వరరావు సహా అధ్యక్షుడుగా సీతంపేట ఏరియా ఆసుపత్రి ప్రధమ బాధ్యులు డాక్టర్ బి శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శిగా జే రమేష్ కుమార్ ఉపాధ్యక్షులుగా జే నాయుడు పి జగదీష్ ఎం.లక్ష్మీనాయుడు కె చిన్నారావు మిస్సమ్మ సంయుక్త కార్యదర్శిగా డి బాపినాయుడు బి ప్రశాంతు జె కృష్ణ హరగోపాలు ఎస్ హరిణి కోశాధికారిగా శ్రీనివాసరావు లు ఎన్నిక అయ్యారు ఈ ఎన్నికలలో పాల్గొన్న ఎన్జీవో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌదరి పురుషోత్తం నాయుడు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు పోరాటానికి ముందుండేది ఒక్క ఎన్జీవో సంఘమేనని అన్నారు పాలకులు గత ఏడు సంవత్సరాలుగా తమ సమస్యలను పట్టించుకోవడంలేదని అన్నారు శ్రీకాకుళం పార్వతీపురం జిల్లాల అధ్యక్షులు హనుమంతు సాయిరాం కిషోర్ శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి రంగాచారి ఉపాధ్యక్షులు కంట జయరాం జానకి రాములు పాల్గొన్నారు అనంతరము కొత్తగా ఎన్నికైన కార్యవర్గానికి రాష్ట్ర నాయకులకు డివిజన్ గౌరవ అధ్యక్షులు లిల్లీ పుష్పనాదం ఆధ్వర్యంలో పలువురు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా కొత్తగా ఎన్నుకోబడిన డివిజన్ అధ్యక్షుడు పైల ఈశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగ సమస్యలు వారి హక్కుల కోసం పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

నియమ నిబంధనలు పాటించండి : ఎస్సై సంతోష్‌కుమార్

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రంలోని వాహనదారులు నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, మైనర్లు ద్విచక్ర వాహనాలు ఆటోలు నడపడం అసలు సహించబోమని ఎస్సై సంతోష్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలో ఆటోలు, ద్విచక్ర వాహనాలపై తనిఖీలు నిర్వహించి యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై సంతోష్ కుమార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండి చట్టబద్ధమైన డ్రైవింగ్ లైసెన్స్, వాహనదారునికి సంబంధించిన 7రకాల రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ కరపత్రాలు, కాలుష్య ధృవీకరణ పత్రం, హెల్మెట్ తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలియజేశారు. వీటిలో ఏ ఒక్కటి లేకపోయినా కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని, ఇటువంటి ఘటనలు ఒకే కుటుంబాన్ని దెబ్బతీసే స్థాయిలో తీవ్ర విషాదాలకు కారణమవుతున్నాయని గుర్తు చేశారు. ప్రాణాలను పణంగా పెట్టే బదులు నియమాలను పాటించి, సురక్షితంగా జీవించండి అని ఆయన యువతను కోరారు. ఈ సందర్భంగా వాహనదారులకు రోడ్డు భద్రతపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి విపత్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : ప్రకృతి విపత్తులు సంభవించేటప్పుడు ప్రజలు అప్రమత్తముగా ఉండాలని స్థానిక ఫైర్ స్టేషన్ ఎస్ ఐ శ్రీ సింహాచలం గారన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల గుమ్మలక్ష్మీపురం ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 2 పి ఓ కుమారి ఏ. శ్రీవాణి ఆధ్వర్యంలో ప్రత్యేక సేవా శిబిరం నాల్గవ రోజు సింహాచలం పాల్గొని అగ్ని సంబంధ ప్రమాదాలు ఏర్పడితే ఎలా కాపాడుకోవాలో ఒక డెమో విద్యార్థులకు స్థానికులకు చూపించారు. ఫైర్ లారీతో వచ్చి అగ్ని ప్రమాదాలను ఎలా అరికడితారో వివరించారు. సిబ్బంది ఆయనకు సహకారాన్ని అందించారు. ఈనాటి నాల్గవ రోజు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు గ్రామానికి చుట్టూ ఉన్న పనికిరాని మొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డా టి శ్రీవరం శ్రీవాణి 50 మంది వాలంటీర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర–సీతంపేట/ భామిని: మహిళలు, బాల బాలికల రక్షణ కొరకు రూపొందించబడిన శక్తియాప్ గూర్చి పాలకొండ శక్తి టీమ్ ఆధ్వర్యంలో , జడ్పీహెచ్ స్కూల్ , డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులం (బాలికలు) విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ ఏఎస్ఐ ఝాన్సీ బాయి, మాట్లాడుతూ మహిళలు, బాల బాలికల రక్షణ కొరకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. ఆపదలో ఉన్న సమయంలో 112 నెంబర్ కు కాల్ చేసి తక్షణ సహాయం పొందగలరని చెప్పారు. సైబర్ క్రైమ్, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాల పై అవగాహన కల్పించారు. గ్రామం లోకీ కొత్త వ్యక్తులు ఎవరైనా వస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారుబాలబాలికల రక్షణ కోసం 1098సైబర్ క్రైమ్ కొరకు 1930 డ్రగ్ కొరకు 1972 నంబర్లను సంప్రదించాలని తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు ప్రకృతంబ కానిస్టేబుల్స్ , ఏ.రాము , సురేష్ కుమార్, గణేష్ బాబు, శోభ రాణి, స్కూల్ హెచ్ఎం మల్లేశ్వరరావు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు,

పల్స్ పోలియో ఆవశ్యకతపై అవగాహన కల్పించాలి

పల్స్ పోలియో పై శిక్షణా కార్యక్రమం
డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కరరావు

విశాలాంధ్ర – బెలగాం : ఈ నెల 21న జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమంపై రీ ఓరియంటేషన్ శిక్షణను జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక ఎన్జీఓ హోం లో వైద్యాధికారులు, ఆరోగ్య పర్యవేక్షకులకు మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్వేలెన్స్ వైద్య అధికారి డాక్టర్ జాన్ పవర్ ప్రజంటేషన్ ద్వారా పల్స్ పోలియో కార్యాచరణపై శిక్షణ అందించారు. జిల్లాలో కార్యక్రమ నిర్వహణపై డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ ప్రాణాంతక వ్యాధుల నుండి పిల్లలను రక్షించేందుకు వ్యాక్సిన్ ఎంతో ఆవశ్యకమైనదని, చిన్నారుల భవిష్యత్ ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదనీ, జిల్లాలో కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో నిర్వహించేందుకు ఈ శిక్షణ సద్వినియోగం కావాలని, క్షేత్ర స్థాయి వైద్య సిబ్బందికి శిక్షణను అందించి పల్స్ పోలియో శతశాతం పూర్తి చేయడమే లక్ష్యంగా వారిని సంసిద్ధం చేయాలని పేర్కొన్నారు. ఐదేళ్ల లోపు పిల్లల జాబితా,కార్యాచరణ సంబంధిత మైక్రో యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. హైరిస్క్ ప్రాంత నివాసితులు గుర్తించాలన్నారు. కోల్డ్ చైన్ నిర్వహణ సమర్ధవంతంగా ఉండేలా ముందస్తుగా చూసుకోవాలన్నారు. ఇప్పటి నుండే ప్రజల్లో అవగాహన కల్పించి పల్స్ పోలియో ఆవశ్యకతపై తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డా. విజయ మోహన్, ఆరోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారులు డా. టి. జగన్ మోహనరావు, డా. రఘుకుమార్, డా. ఎం. వినోద్ కుమార్, డా. సూర్య కౌశిక్, వైద్యాధికారులు, సూపర్వైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయండి

జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర–భామిని/పార్వతీపురం : ఈనెల 5న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్‌రెడ్డిఅధికారులనుఆదేశించారుమంగళవారం భామిని ఏపి మోడల్ స్కూల్ సమావేశపు మందిరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి జిల్లాఅధికారులతోసమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగాజాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు పార్వతీపురం, పాలకొండ సబ్ కలెక్టర్లు డా.ఆర్ వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్ నిర్వహించనున్నారని ఎటువంటిఅవసరంఉన్నా వారిని సంప్రదించాలన్నారు. డిసెంబర్ 5న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ జరుగనున్నదని, ఈకార్యక్రమానికి సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గం భామిని మండలంలో పాల్గొననున్నారని తెలిపారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారైందని చెప్పారు. శుక్రవారం ఉదయం 10.30 గంటలకు భామిని ఏపీ మోడల్ స్కూలుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చేరుకుంటారన్నారు. మధ్యాహ్నం రెండు గంటల వరకు మోడల్ స్కూల్లో జరిగే మెగా పేరెంట్‌టీచర్స్ మీటింగ్ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నారని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనే అన్ని కార్యక్రమాలకు అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు పాటించేలాసంబంధితాధికారులుచర్యలుచేపట్టాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలనన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటిలోటుపాట్లు లేకుండా ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా విధులు కేటాయించిన అధికారులందరూ ప్రోటోకాల్ నిబంధనలనుతూ.చతప్పకపాటించాలన్నారు.ముఖ్యమంత్రి పాల్గొనే ప్రాంతాలల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భద్రతా, పార్కింగ్ అంశాలలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రధానంగా విద్యుత్, రహదారులు, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, ఏర్పాట్లతో పాటు పోలీసు, ఫైర్, ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ ను కూడా అందుబాటు లో ఉంచేలా చర్యలు చేపట్టాలన్నారు. హెలిప్యాడ్, రచ్చబండ వద్ద ఇంటర్నెట్ సదుపాయం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని డిపిఓను ఆదేశించారు, సభాస్థలిలో పబ్లిక్ అడ్రస్ సిస్టం, డిజిటల్ స్క్రీన్స్, లైవ్ ఇంటర్నెట్ ఏర్పాట్లకు, అలాగే ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కవరేజ్ కి సంబంధించి జిల్లా సమాచార పౌర సంబంధాలఅధికారివారికిఆదేశించారు. ఈసమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్ భాస్కరరావు,డి.ఆర్.డి.ఏ,జిల్లా నీటియాజమాన్య ప్రాజెక్ట్ డైరెక్టర్లు ఎం.సుధారాణి, పోలీసు, ఫైర్, విద్యుత్, ఆర్ అండ్ బి, పీఆర్ వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల తహసిల్దార్లు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్నులు త్వరగా వసూలు చేయాలి : డిప్యూటీ ఎంపీడీవో

విశాలాంధ్ర –పార్వతీపురం రూరల్ : మండల పరిధిలో గల ఇంటి పన్నుల వసూలు, సమిత్వ సర్వే, స్వర్ణ పంచాయితీలే ఆధార్ నంబర్లు మొబైల్‌కు అనుసంధానం చేయుట, గ్రామాల్లో ప్లాస్టిక్ నిషేధము వేగవంతం చేయాలని డిప్యూటీ ఎంపీడీవో పాపారావు సూచించారు. మంగళవారం పంచాయతీ కార్యదర్శు లతో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శులకు స్పష్టమైన ఆదేశాలిస్తూ పారిశుధ్యాన్ని గ్రామస్థాయిలో మెరుగుపరచాలని రక్షిత మంచినీటి ట్యాంకుల వద్ద క్లోరినేషన్ చేయాలని కాలువల్లో పోలికలను ఎప్పటికప్పుడు తొలగించి బ్లీచింగ్ జాలడము నిరంతర ప్రక్రియగా జరగాలన్నారు. చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాలను మరింత బలపరచాలని అన్నారు.

మన్యంలో సవర భాషా వాలంటీర్ల సమస్యలు పరిష్కరించాలి

టీడీపీ ఇంచార్జ్‌కి వినతి

విశాలాంధ్ర–సీతంపేట : మండలం టీడీపీ కార్యాలయంలో టీడీపీ ఇంచార్జ్ పడాల భూదేవిని మంగళవారం సవర భాషా వాలంటీర్లు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భూదేవికి వినతిపత్రం అందజేశారు. వాలంటీర్ సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకు వెళ్లి సమస్యను పరిష్కరిస్థామని భూదేవి హామీ ఇచ్చారని తెలిపారు.

చోడిరాయి కల్వర్టుకు మరమ్మతులు పూర్తి

లోతుగెడ్డ సర్పంచ్ సునీల్

విశాలాంధ్ర–చింతపల్లి: కోతకు గురైన కల్వర్ కు మరమ్మత్తులు నిర్వహించడం జరిగిందని లోతుగెడ్డ సర్పంచ్ సునీల్ అన్నారు. ప్రమాదపుటంచున చోడిరాయి రహదారి శీర్షికన ఆదివారం విశాలాంధ్ర లో ప్రచురితమైన కథనానికి స్పందించిన ఆయన మాట్లాడుతూ లోతుగెడ్డ వంతెన నుండి చోడిరాయి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిలో మరమ్మతులకు గురైన కల్వర్టుకు పూర్తిస్థాయిలో మరమ్మత్తులు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రస్తుతం చోడిరాయి గ్రామానికి వెళ్లే రహదారి లో ప్రయాణానికి ఎటువంటి ఇబ్బందులు లేవని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. తాను సర్పంచ్ గా ఉన్న లోతు గెడ్డ పంచాయతీలో అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి తాను వెంటనే స్పందిస్తున్నానని, పంచాయతీలో ఏ సమస్య ఉన్న ముందుగా తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

స్కిల్ పోటీల్లో హడ్డుబంగి విద్యార్థునులు తృతీయ బహుమతి కైవసం

విశాలాంధ్ర–సీతంపేట : ఐటిడిఏ పరిధిలో గల హడ్డుబంగి బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థునులు పార్వతీపురం మన్యం జిల్లాలో జరిగిన స్కిల్ కాంపిటేషన్ పోటీల్లో పాఠశాల విద్యార్థులు తృతీయ బహుమతి కైవసం చేసుకోవడం పై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమావాణి, ఉపాధ్యాయులు, విద్యార్థినుల ప్రతిభపై హర్షం వ్యక్తం చేశారు.

సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

ఎస్ఐ పాపినాయుడు

విశాలాంధ్ర–దుంబ్రిగుడ : సైబర్ నేరాలపై విద్యార్థినిలు అవగాహన కలిగి ఉండాలని ఎస్సై పాపి నాయుడు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలో విద్యార్థినిలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ పాపి నాయుడుమాట్లాడుతూ ఫోన్ల ద్వారా సగానికి పైగా నేరాలు జరుగుతున్నాయని అపరిచిత వ్యక్తులు వాట్సాప్ గ్రూపుల్లో లింకులు పంపితే వాటిని క్లిక్ చేయవద్దని చెప్పారు. అంతే కాకుండా తెలియని వ్యక్తులు సెల్ ఫోన్ కు వచ్చే ఒటిపి అడిగితే చెప్పవద్దని అన్నారు. అలాగే బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని, బాల్య వివాహాలు చేసుకునే వారికి ప్రోత్సహించవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ భవాని, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను ఎంపీడీవో తనిఖీ

విశాలాంధ్ర–కొమరాడ : ఈనెల 5వ తేదీన జరగబోయే తల్లిదండ్రులు సమావేశం ఏర్పాట్లు పూర్తి చేయాలని మంగళవారం గుమ్మడ గ్రామపంచాయతీ ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇన్చార్జి ఎంపీడీవో ఎస్ రమేష్ పరిశీలించారు ముందుగాను వంటసాలను హాజరు పట్టికను మధ్యాహ్నం భోజనం పాఠశాలలో ఉన్న చుట్టుపక్క పరిసరాలు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ఈనెల 5వ తేదీన మెగా పేరెంట్స్ డే రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ఆదేశాల ప్రకారం అన్ని పాఠశాలలో మెగా పేరెంట్స్ డే జరుగుతుందని ఆయన అన్నారు అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి ఒక్క విద్యార్థి చదువుకి దూరం అవ్వకూడదని పేద విద్యార్థుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమల్లో ఉన్నాయి కాబట్టి అవి ప్రతి పేద విద్యార్థికి ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

మావోయిస్టు వారోత్సవాలకు వ్యతిరేకంగా గిరిజన యువత ర్యాలీ

విశాలాంధ్ర–మారేడుమిల్లి:అల్లూరి జిల్లాలోని మారేడుమిల్లి గ్రామ ప్రధాన కూడలిలో గిరిజన యువత పెద్దఎత్తున ఏకమై, మావోయిస్టుల వారోత్సవాలకు వ్యతిరేకంగా ఒక భారీ ర్యాలీని నిర్వహించారు. "నక్సలిజం వద్దు – అభివృద్ధే ముద్దు" అనే నినాదాలతో ఈ ర్యాలీ నిర్వహించారు.గిరిజన ప్రాంతంలో మావోయిస్టుల ప్రభావం కారణంగా అల్లూరి జిల్లాలోని మారుమూల గ్రామాల అభివృద్ధి పెద్దఎత్తున కుంటుపడుతోందని యువత ఆవేదన వ్యక్తం చేసారు.మావోయిస్టులు దండకారణ్యంలో ఉంటూ, తమ కార్యకలాపాలకు అడ్డులేకుండా ఉండేందుకు అటవీ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని,రహదారులు, మౌలిక సౌకర్యాల అభివృద్ధిని అడ్డుకుంటూ అమాయక గిరిజన ప్రజలను సమాచార ప్రతినిధులుగా, వారిని మట్టుపెడుతున్నారని ఆరోపించారు.యువత అసాంఘిక కార్యకలాపాలకు, మావోయిస్టుల మార్గానికి దూరంగా ఉండాలని, ప్రజా సంక్షేమానికి మరియు ప్రజా శాంతికి,పాటుపడాలని కోరుతూ నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో స్థానిక యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

టీచర్ ఒరియెంటేషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

–ఎంఈఓ లు ప్రసాద్, బోడం నాయుడు, వాసవ్య మహిళా మండలి పిడి సునీత

విశాలాంధ్ర –చింతపల్లి: వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టీచర్ ఒరియెంటేషన్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని స్థానిక మండల విద్యాశాఖ అధికారులు పనసల ప్రసాద్, జి బోడం నాయుడు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం వాసవ్య మహిళా మండలి ప్రాజెక్టు డైరెక్టర్ సునీత ఆధ్వర్యంలో నిర్వహించిన టీచర్ ఒరియెంటేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు మాట్లాడుతూ వాసవ్య మహిళా మండలి ద్వారాబాలికల డ్రాప్‌ఔట్స్ తగ్గించడం, బాల్యవివాహాల నివారణకు స్కూల్ స్థాయిలో తీసుకోవాల్సిన చర్యలు, స్కూల్ కమ్యూనిటీ లింకేజెస్ బలోపేతం (మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహణ),బాలికల నాయకత్వాన్ని ప్రోత్సహించేందుకు పీర్ లీడర్‌షిప్‌లో టీచర్ల పాత్ర అనే అంశాల పై పనిచేస్తుండడం అభినందనీయం అన్నారు. వాసవ్య మహిళా మండలి పిడి సునీత మాట్లాడుతూ ఈ ఓరియంటేషన్ కార్యక్రమం ద్వారా బాలికల సమగ్ర అభివృద్ధి కోసం పాఠశాల స్థాయిలో మరింత సమన్వయం, అవగాహన, సహకారం పెంపొందించడమే ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బాలికల భద్రత, విద్యా రిటెన్షన్, నాయకత్వ వికాసం, బాలికల కోసం సురక్షితమైన పాఠశాల వాతావరణం వంటి అంశాలపై వారి అభిప్రాయాలను వాసవ్య మహిళ మండలి బృందం తో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు బి ఎస్ ఎన్ రాజు, జె లక్ష్మణ కుమార్, చిట్టినాయుడు , ఉపాధ్యాయుల బృందం, అధిక సంఖ్యలో వాసవ్య మహిళ మండలి సభ్యులు పాల్గొన్నారు.

గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

విశాలాంధ్ర –మక్కువ:మక్కువ మండలంలో గంజాయి మరియు మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రజలను, యువతను, విద్యార్థులను మమేకం చేసుకుంటూ పార్వతీపురం మన్యం జిల్లా పోలీసుల విస్తృత అవగాహన కార్యక్రమాలు మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలను ప్రజలకు వివరించి, నిలువరించాలనే సంకల్పంతో విశాఖపట్నం రేంజ్ పరిధిలో పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, పర్యవేక్షణలో 'అభ్యుదయం సైకిల్ యాత్ర' పేరుతో పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు పట్టణం నుండి విశేష స్పందనతో మూడవ రోజు ప్రారంభమై ముందుకు సాగుతూ మామిడిపల్లి గ్రామం చేరుకోగా, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, సాలూరు రూరల్ సర్కిల్ పోలీస్ అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజలు, ప్రజానాయకులు, యువత, విద్యార్థులు ర్యాలీగా వస్తున్నా బృందానికి ఆతిథ్యాన్నిస్తూ, ఘనస్వాగతం పలికారు. అభ్యుదయం సైకిల్ యాత్రని వాయిద్యాలు, డిజె, కోలాటం, గిరిజన సాంప్రదాయ దింసా నృత్యముతో, ప్రచార రథం, అసేస జనసమూహం నడుమ వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం "అభ్యుదయం సైకిల్ యాత్ర" బృందం సైకిల్ తొక్కుతూ ర్యాలీగా, వాయిద్యాలు, డిజె, కోలాటం, గిరిజన సాంప్రదాయ దింసా నృత్యముతో విశేష జన సందోహంతో కలిసి మార్గ మధ్యలో ప్లకార్డులు చూపిస్తూ, డ్రగ్స్‌పై నినాదాలు చేస్తూ, మత్తు పదార్థాల వలన కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కలిపిస్తూ సుమారు 500 మంది పైగా విద్యార్థులు, ప్రజలు, యువతతో ముందుకు సాగుతూ, మానవహారం గా ఏర్పడి మాదకద్రవ్యాలకు వ్యతిరకంగా నినాదాలు చేసారు. అనంతరం పోలీస్ అధికారులు, ప్రజానాయకులు, ఉపాధ్యాయులు మత్తుపదార్థల వలన కలిగే అనర్థాలు, వాటిని అరికట్టడానికి చేపట్టే చర్యలు గురించి అవగాహన కల్పించారు. అనంతరం డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదాలు చేసి, సమావేశమైన అందరితో ప్రతిజ్ఞ చేయించారు. తదుపరి శంబర గ్రామం మీదుగా ముందుకు సాగుతూ మక్కువ గ్రామం చేరుకొని, మక్కువ జిల్లా పరిషత్ ఉన్నత పాటశాల నందు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొన్నారు. గంజాయి మరియు ఇతర అసాంఘిక కార్యక్రమాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే 1972కు, 100/112కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఈ కార్యక్రమం ద్వారా విజ్ఞప్తి చేసారు. ఈరోజు ఈ కార్యక్రమంలో కొటియ సిఐ క్రాంతి కుమార్, సాలూరు రూరల్ ఎస్సై నరసింహమూర్తి, హెల్త్ ఆఫీసర్ శివకుమార్,ఈగల్ సిబ్బంది, స్థానిక మండల నాయకులు, యువత, విద్యార్థులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. తదుపరి ఈ అభ్యుదయం సైకిల్ యాత్ర సంబర నుండి మక్కువ వరకు ప్రారంభం ఉంచడం జరిగింది.

మెనూ ,విద్యార్థుల ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు పాటించండి

ఆశ్రమ వసతిగృహ అధికారులకు సూచించిన ఏ టి డబ్ల్యూ ఓ జయ నాగలక్ష్మి

విశాలాంధ్ర –చింతపల్లి: మెనూ ను సక్రమంగా అమలు అమలు చేయడంతో పాటు, విద్యార్థుల ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏ టి డబ్ల్యూ ఓ బలిరెడ్డి జయనాగలక్ష్మి అన్నారు. మండలంలోని వివిధ గిరిజన సంక్షేమ ఆశ్రమ వసతి గృహ పాఠశాలలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమ వసతిగృహ పాఠశాలల పరిస్థితిని, విద్యార్థులకు అందుతున్న మెనూ ను, కూరగాయలు నిల్వ చేసే గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ మధ్యకాలంలో చింతపల్లి, జికె వీధి మండలాలలోని వివిధ ఆశ్రమ పాఠశాలలలో చోటుచేసుకున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని మరి అటువంటి పరిస్థితులు పునరావృతం కాకూడదనే లక్ష్యంతో మెనూ ను విధిగా అమలు చేయాలని, కూరగాయలు, ఆకుకూరల విషయంలో వంట మనుషలతో పాటు వసతిగృహ అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా ఆశ్రమ వసతి గృహాల పాఠశాలల వసతి గృహ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు

ఆసుపత్రి సూపరిండెంట్ నీలవేణి

విశాలాంధ్ర –చింతపల్లి:ఆసుపత్రి సూపరిండెండెంట్ గానూ, డిసిహెచ్ఎస్ గానూ రెండు హోదాలు ఉన్నప్పటికీ ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బందితో సక్రమంగా పనిచేయడంలో తమరు చూపుతున్న చొరవ అభినందనీయమని టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు, అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం అన్నారు. మంగళవారం స్థానిక ఏరియా ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరిండెంట్, డి సి హెచ్ ఎస్ నీలవేణి ను వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్యులతో పాటు, వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా వారందరినీ అభినందించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వృత్తిని దైవంగా భావించే వైద్యులు, వైద్య సిబ్బంది ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల ఎంతో అభిమానంగా మాట్లాడుతూ వైద్యం అందిస్తున్నారన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజల సహకారం ఉంటే వైద్యులు, వైద్య సిబ్బంది మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని ఈ సందర్భంగా ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు.

లోకేష్ బాబుపై క్యాడర్ ఆశలు

పాలకొండ టిడిపికి లోకేష్ బాబు మంత్రించేనా
భామిని మండల కేంద్రంలో నియోజకవర్గ పరిధి ముఖ్య నాయకులతో సమావేశం

విశాలాంధ్ర–పాలకొండ:రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడు టిడిపి ముఖ్య నేత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు పాలకొండ నియోజకవర్గంలో పార్టీపై ప్రత్యేకమైన దృష్టి సారించారు ఈనెల 5వ తేదీన భామిని లో అధికారిక కార్యక్రమం ఉంది దీనికి ముందు రోజే అంటే ఈ నెల నాలుగవ తేదీ రాత్రి భామిని చేరుకుంటారు అదేరోజు రాత్రి పాలకొండ నియోజకవర్గంలోని పాలకొండ సీతంపేట భామిని వీరఘట్టం మండలాలకు చెందిన టిడిపి క్యాడర్ తో సమావేశం నిర్వహించనున్నారు మంత్రి చేపడుతున్న ఈ కార్యక్రమం పై టిడిపిలో అందరి దృష్టి నెలకొని ఉంది గత ఎన్నికలలో పాలకొండ కూటమి పొత్తులలో భాగంగా జనసేనకు ఈ నియోజకవర్గాన్ని కేటాయించారు అప్పటి నుంచి టిడిపికి సరియైన నాయకత్వం లేని పరిస్థితి నెలకొని ఉంది దీంతోపాటు తీవ్రమైన వర్గ విభేదాలు ఆ పార్టీలో నెలకొని ఉండడం ఇంటెలిజెన్స్ ద్వారా ఎప్పటికప్పుడు మంత్రి లోకేష్ బాబుకు సమాచారం చేరుతూ ఉంది దీనితో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం పాలకొండ నియోజకవర్గంలో నిర్వహించేందుకు లోకేష్ బాబు నిర్ణయించినట్లు విశ్వసనీయ సమాచారం ఓవైపు అధికారిక కార్యక్రమం పనిలో పనిగా పార్టీని చక్కదిద్దేందుకు లోకేష్ బాబు నిర్ణయించినట్లు తెలుస్తోంది గత ఎన్నికలలో టిడిపి నాయకులు కూటమి అభ్యర్థి నిమ్మకాయ విశేషంగా పనిచేశారు గతంలో వైసిపి హయాంలో ఐదేళ్లు పోరాడి అప్పటి నాయకులు అవినీతి అక్రమాలను ఎండగడుతూ ప్రజలలో టిడిపిని బలంగా తీసుకుని వెళ్లారు పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత తమకు గుర్తింపు ఉంటాదని ఆశపడిన నాయకులకు తీవ్రమైన నిరాశే ఎదురయ్యింది నియోజకవర్గంలో నాలుగు మండలాలలో వచ్చిన మెజార్టీ కన్నా ఒక్క పాలకొండ నగర పంచాయతీలోనే అత్యధికంగా మెజార్టీ రావడంతో పాలకొండ నాయకులు సైతం పదవులు పై ఆశలు పెట్టుకున్నారు వీరికి కూడా నిరాశే ఎదురు అయ్యింది కష్టపడిన నాయకులకు పదవులు విషయములో గుర్తింపు లేకపోవడం వెనుక పక్క జిల్లాలకు చెందిన ముఖ్య నాయకుల హస్తం ఉన్నట్లు ఈ ప్రాంతంలో ప్రచారం జోరుగా సాగుతుంది, నియోజకవర్గంలో టిడిపి సమావేశాలలో కొట్లాటలు అరుపులు కేకలు ఒకరికొకరు తోసుకోవడం ఈ ఘటనలు చాలా సమావేశాలలో జరిగేయి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత టిడిపి రెండు వర్గాలుగా నియోజకవర్గంలో విడిపోయింది ఒక వర్గం తమకు కనీస గుర్తింపు లేదంటూ పార్టీ అధిష్టానం సైతం పలుమార్లు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే పార్టీ కోసం తాము కష్టపడిన ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని టిడిపి కార్యకర్తలు నాయకులు మదన పడుతున్నారు ఈ వర్గ విభేదాల కారణంగా నియోజకవర్గంలో ఇప్పటికీ సమస్త గత ఎన్నికలు నిర్వహించలేకపోయారు శ్రీ కోటదుర్గ ఆలయానికి పాలకవర్గ నియమకానికి నోటిఫికేషన్ విడుదల అయినప్పటికీ వర్గ విభేదాలతో పాలకవర్గం నియమించలేదు, పిఏసిఎస్ సంఘాలు కమిటీలు తీవ్ర జాప్యం జరుగుతూ ఉంది ఒక్క మార్కెట్ కమిటీ తప్ప మిగతా నియమకాలు ఇంతవరకు జరగలేదు మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం సైతం జనసేన టిడిపి వేర్వేరుగా నిర్వహించారు ౦ ఈ సమావేశం అన్ని పార్టీలలోనూ హాట్ టాపిక్ గా మారింది దీనితో ఈ సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది.లోకేష్ బాబు నిర్వహిస్తున్నటువంటిఈ ముఖ్య సమావేశానికి నాలుగు మండలాల పరిధిలో ఉన్న ముఖ్య నాయకులు సన్నద్ధం అవుతున్నారు ఇందుకు సంబంధించి ఇప్పటికే మంత్రి లోకేష్ బాబు ఆ వద్దా పూర్తి నివేదిక ఉన్నట్లు తెలుస్తోంది ఏది ఏమైనా టిడిపికి పూర్వ వైభవం ఈ సమావేశం తో వచ్చేనా అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

దేవుని ప్రేమతో అందరూ ఐక్యమక్యంగా మెలగాలి

నియోజకవర్గ ఇన్చార్జి దొన్ను దొర

విశాలాంధ్ర–అనంతగిరి:ఏసుక్రీస్తు లోక రక్షకుడని ఆయన ప్రేమతో మనమంతా ఐక్యమత్యంగా కలిసిమెలిసి జీవించాలని అరకులోయ నియోజకవర్గ ఇన్చార్జ్ దోన్నుదొర అన్నారు. మండలంలో గల భీంపూలు పంచాయతీ కేంద్రంలో మెగా క్రిస్మస్ వేడుకలు బీం పోల్ పంచాయతీ సర్పంచ్ బిమ్మాలమ్మ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ దోన్నుదొర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం భీంపూర్ పంచాయతీ నుండి సుమారు 500 మంది క్రిస్మస్ వేడుకలో పాల్గొన్న ప్రజలకు తెలుగుదేశం నాయకులు వీరమల్ల ఈశ్వరరావు బహుమతులను అందజేశారు. వృద్ధులకు అరకులోయ నియోజకవర్గ ఇన్చార్జి దొన్నుదొర చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అరకులోయ నియోజకవర్గ పరిశీలకులు శివరామకృష్ణ, బీం పోల్ సర్పంచ్ బిమ్మలమ్మ,తెలుగుదేశం సీనియర్ నాయకులు ఈశ్వరరావు, అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుబ్బారావు, పాస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.